క్లుప్తంగా

జగనన్న గోరుముద్ద తనిఖీ



మండపల్లిలో మధ్యాహ్నభోజనాన్ని వడ్డిస్తున్న ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ

ఇచ్ఛాపురం రూరల్: మండలంలోని మండపల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం ఉప విద్యాశాఖాధికారి పగడాలమ్మ మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం వడ్డించాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో మండపల్లి, ధర్మపురం హెచ్ఎం జాడు ప్రకాశరావు, శున్నాముద్ది విశ్వనాధం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

టెక్కలి రూరల్: మండలంలోని పెద్దసాన మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు దుబ్బక హరికృష్ణ, దాసరి రోహిత్, పిల్లల నవదీప్‌లు ఇటీవల గుంటూరు జిల్లా రేపల్లెలో జరిగిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో ప్రతిభకనబరిచి బంగారు పతకాలు సాధించినట్లు హెచ్ఎం బొడ్డేపల్లి నేతాజీ తెలిపారు. వీరు త్వరలో ఢిల్లీలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులను హెచ్ఎంతో పాటు కోచ్ జగదీశ్వరరావు, ఉపాధ్యాయులు మంగళవారం అభినందించారు.

క్రీడాకారులకు సత్కారం



స్నేహతో పాటు తల్లిదండ్రులను సత్కరిస్తున్న ఎంపీపీ, ఉపాధ్యాయులు

ఇచ్ఛాపురం రూరల్: విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంపీపీ బోర పుష్ప అన్నారు. కొత్త శాసనాం ఉన్నత పాఠశాలకు చెందిన కొంతాల స్నేహ ఇటీవల నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీల్లో ద్వితీయ స్థానం సాధించిన నేపథ్యంలో మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కారంగి త్రినాథ్‌రెడ్డి, హెచ్ఎం ఎ.చిరంజీవిరావు, మాజీ ఎంపీపీ కారంగి మోహనరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకంచేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు

కవిటి: పేదల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ వైద్య ఖర్చుల మొత్తాన్ని రూ.పది లక్షల నుంచి రూ.25లక్షల పరిమితికి పెంచడం హర్షణీయమని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. మంగళవారం కొత్తపుట్టుగలోని తన నివాసంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్తు చామంతి ,ఆయన కుమారుడు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్ల పంపిణీ



దుప్పట్లు అందిస్తున్న గృహాలక్ష్మి

కాశీబుగ్గ: పలాస రైల్వేస్టేషన్ రోడ్డులో రామాలయం వద్ద 20 మంది యాచకులకు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్టు మాజీ డైరెక్టర్ మరడ గృహాలక్ష్మి వీటిని సమకూర్చి స్వయంగా నిరుపేదలకు అందించారు. కార్యక్రమంలో మరడ మనోజ్‌కుమార్, ఎస్.శ్రీనివాసరావు, వార్డు వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతిభావంతులకు ఆర్థిక సాయం



పలాస: బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత ఏడాది పదో తరగతి పరీక్షలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన ఇద్దరు విద్యార్థులకు అదే పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన రంప అనంత శర్మ మెమోరియల్ స్కాలర్‌షిప్ కింద రూ.2000, రూ.1000 చొప్పున నగదు బహుమతులను అందజేశారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.వైకుంఠరావు, రంప అనంత శర్మ, కొయ్యల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ ఫలాలు



సోంపేట: సోంపేట సచివాలయం-3 పరిధిలో పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్

సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఇంటింటా సంక్షేమ కాంతులు వెదజల్లుతున్నాయని వక్తలు పేర్కొన్నారు. మంగళవారం ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో సచివాలయాల వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. తొలుత సచివాలయాల వద్ద సంక్షేమ పథకాల బోర్డులు ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పరిధిలో వైఎస్సార్ సీపీ జెండా ఎగురవేశారు. మళ్లీ ముఖ్యమంత్రిగా సీఎం జగన్ ఎందుకు రావాలో వివరించారు. - సాక్షి నెట్‌వర్క్



వజ్రపుకొత్తూరు రూరల్: పెద్దబొడ్డపాడులో కరపత్రాలను అవిష్కరిస్తున్న సర్పంచ్‌లు తమ్మినాన ఢిల్లీరావు, కొల్లి భాస్కరరావు, అధికారులు



కోటబొమ్మాళి: చీపుర్లపాడు సచివాలయంలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు



టెక్కలి: తలగాంలో ప్రగతి బోర్డులను ఆవిష్కరిస్తున్న జేసీఎస్ ఇన్‌చార్జి మోహన్, సర్పంచ్ పి.లక్ష్మి, వైస్ ఎంపీపీ రమేష్, నాయకులు వెంకటేశ్వరావు, చింతాడ గణపతి

జగనన్న సమగ్ర భూసర్వే ప్రారంభం



మూలిపాడులో డ్రోన్‌సర్వే ప్రారంభిస్తున్న సర్పంచ్ వెంకటరావు

మందస: మూలిపాడు పంచాయతీలో మంగళవారం జగనన్న శాశ్వత భూహక్కు భూరక్ష పథకం సమగ్ర భూసర్వే నాలుగో విడత కార్యక్రమాన్ని సర్పంచ్, వైఎస్సార్ సీపీ నేత గుసిరి వెంకటరావు ప్రారంభించారు. డ్రోన్ ఎగురవేసి భూమి కొలతలను గుర్తించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 4వ విడతలో మూలిపాడు, కొంకడాపుట్టి, సువర్ణాపురం, బొగాబంద, హంసరాళి, బిడిమి గ్రామాల్లో సర్వే జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు తెలుకుల గురుమూర్తి, వినోద్ పాణిగ్రాహి, ఇళ్ల భోగేశ్వరరావు, తెలుకల బుదియా సాహు, నాగేశ్వరరావు, దట్టి నీలయ్య, సర్వే ఆఫ్ ఇండియా సర్వేయర్లు శ్రీను, హెచ్.ప్రసాద్, సచివాలయ కార్యదర్శి బొంతు రమణ, వీఆర్వో జి.కావ్య, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాటు ధర కల్పించండి



జేసీకి వినతిపత్రం అందిస్తున్న యూడీఎఫ్ నాయకులు

మందస: జీడిపంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉద్దానం డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు సొర్ర రామారావు కోరారు. ఈ మేరకు యూడీఎఫ్ నాయకులతో కలిసి జాయింట్ కలెక్టర్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గతంలో రూ.14వేలు ధర పలికిన 80కిలోల బస్తా నేడు రూ.8వేలుకు పడిపోయిందన్నారు. వ్యాపారులు జీడిపప్పు ధరను పెంచుకుంటూ పోతున్నారని, పిక్కల ధర మాత్రం పెరగడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జీడి వ్యాపారులు సిండికేట్‌గా మారి రైతుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. 80 కిలోల బస్తాకు తరుగుపేరిట 85 కిలోలు వరకు తీసుకుంటున్నారన్నాని చెప్పారు. జీడిపంటను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని, గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. కార్యక్రమంలో యూడీఎఫ్ గౌరవ అధ్యక్షుడు దున్న గాంధీవర్మ, ఉపాధ్యక్షుడు పందిరి శ్రీను, కార్యదర్శి పిచ్చుక కిరణ్, సాంస్కృతిక కో-ఆర్డినేటర్ మడియా ప్రశాంత్, యాదవరావు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు విప్లవాత్మకం



ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తున్న దువ్వాడ వాణి, నాయకులు

టెక్కలి: ప్రజారోగ్యం పరిరక్షణలో విప్లవాత్మకంగా డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచిన నేపథ్యంలో లబ్ధిదారులకు వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులను మంగళవారం పంపిణీ చేశారు. స్థానిక గ్రామ సచివాలయం-1 పరిధిలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గతంలో ఏదైనా అనారోగ్య సమస్య వస్తే, వైద్యానికి ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడా పరిస్థితి లేకుండా ఆరోగ్యశ్రీ పరిమితిని సీఎం జగన్ భారీగా పెంపుదల చేశారని చెప్పారు. ఇటువంటి ప్రభుత్వానికి భాద్యతగా అండగా నిలవాలని కోరారు. అనంతరం కరపత్రాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఎం.కిషోర్, నాయకులు ఎస్.శంకర్, కె.పార్వతి, వై.అనంతయ్య, డి.కుశుడు, ఎ.రాహుల్, డి.గోపి, కె.రవికుమార్‌గాంధీ, డి.కూర్మారావు, ఆర్.మురళీరెడ్డి, బి.ధనుంజయ్, టి.జగ్గారావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆవుకు అరుదైన శస్త్రచికిత్స



ఆవుకు శస్త్రచికిత్స చేస్తున్న దృశ్యం

మందస: ఉద్దాన ప్రాంతమైన పెద్దబిడిమికి చెందిన తెప్పల చంద్రయ్య అనే రైతుకు చెందిన ఆవు అనారోగ్యానికి గురయ్యింది. విషయం తెలుసుకున్న మందస పశు వైద్యాధికారి డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ మట్ట రవికృష్ణ పశువు గర్భ ముఖద్వారం తెరుచుకోకపోవడంతో ప్రసవం సాధ్యంకానప్పటికీ, శ్రమించి శస్త్రచికిత్స చేసి, గోవు ప్రాణాన్ని కాపాడారు. సిబ్బంది జి.కల్యాణ్‌కుమార్, జి.వెంకటరావు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా...

విద్యార్థి సంఘాల నిరసన

కాశీబుగ్గ: ఉద్యోగ నోటిఫికేషన్ల విషయమై అఖిల భారత యువజన సమాఖ్య, అఖిల భారత విద్యార్థి సమాఖ్య సంఘాల ఆధ్వర్యంలో కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు మొజ్జాడ యుగంధర్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోరు వాసు, కొన్న శ్రీనివాసరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే కన్సల్టెన్సీ కమిటీ మెంబర్‌గా జగన్నాథరావు

నందిగాం: మండలంలోని పెద్దబాణాపురానికి చెందిన కొండాల జగన్నాథరావు నౌపడ రైల్వే కన్సల్టెన్సీ కమిటీ మెంబర్‌గా నియమితులయ్యారు. ఇందుకు సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు బిర్లంగి ఉమామహేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అట్టాడ రవిబాబ్జికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కేసు నమోదు

కోటబొమ్మాళి: జియ్యన్నపేట రైతుభరోసా కేంద్రంలో సోమవారం జరిగిన ఘర్షణకు సంబంధించి అగ్రికల్చరర్ అసిస్టెంట్ దున్న అప్పన్నపై మంగళవారం కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ షేక్ మహమ్మద్ అలీ తెలిపారు. జియ్యన్నపేటకు చెందిన రైతు బమ్మిడి శ్రీనివాసరావు ఆర్‌బీకేకు వెళ్లి ధాన్యం కొనుగోలు విషయమై అప్పన్నను ప్రశ్నించగా ఇద్దరి మధ్య మాటామాటా పెరిగి చివరికి గొడవకు దారి తీసింది.ఈ ఘర్షణలో రైతు కాలు విరిగింది. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

వరి కుప్ప దగ్ధం

నందిగాం: మండలంలోని నరేంద్రపురం పంచాయతీ పాతినవానిపేటలో కణితి నందేసుకు చెందిన వరి చేను కుప్ప మంగళవారం అగ్నికి ఆహుతైంది. పొలానికి దగ్గరగా ఉన్న చెరువులో ఉన్న ఎండిపోయిన మొక్కలకు నిప్పు పెట్టడంతో అది పక్కనున్న 50 సెంట్ల కుప్పకు అంటుకుని దగ్ధమైంది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట కాలిబూడిదైందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరుతున్నారు.

స్థానికులకే అవకాశం ఇవ్వాలి

కంచిలి: మండలంలోని మకరాంపురంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన డాక్టర్ వై.ఎస్.ఆర్.సుజలధార పథకం సంప్ పరిధిలో ఉద్యోగాల్లో స్థానికులకే ప్రాధాన్యమివ్వాలని వైఎస్సార్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేశారు. సంప్ ఏర్పాటుకు స్థలం కేటాయించడం, చాలా ఏళ్లుగా ఇక్కడ భూమి సాగుచేసుకొంటున్న రైతులు త్యాగం చేశారని, దానిని దృష్టి పెట్టుకొని నిర్వాహకులు స్థానికులకు ఉద్యోగాల కల్పనలో ప్రాధాన్యమివ్వాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ సరుకులపై విచారణ

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా సరుకులు పక్కదారి పట్టడంతో గ్రామ సచివాలయ సిబ్బంది ఈ నెల 17న బియ్యాన్ని పట్టుకొని స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. దీనిపై సాక్షిలో వచ్చిన కథనం మేరకు ఐసీడీఎస్ పీఓ డి.శార్వాణి సమక్షంలో మంగళవారం అక్కుపల్లిలో విచారణ చేపట్టారు. లబ్ధిదారుల వివరాలు, స్టాక్ రికార్డులను పరిశీలించారు. అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బీమా తక్షణ సాయం అందజేత



రూ.10 వేలు అందిస్తున్న నాయకులు

కాశీబుగ్గ: పలాస మండలం అల్లుఖోలకు చెందిన ఎస్.సురేంద్ర(50) ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో కుటుంబ సభ్యులకు పార్టీ నాయకుడు దువ్వాడ రవికుమార్ మంగళవారం వైఎస్సార్ బీమా తక్షణ సాయం రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు చింతాడ మాధవ్, అగ్రికల్చర్ అడ్వైజర్ బోర్డు మాజీ అధ్యక్షుడు గొర్లు వేణుగోపాలరావు, పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, వార్డ్ మెంబర్ తారకేశ్వరరావు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

సేవా సంస్థ ఔదార్యం



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

వజ్రపుకొత్తూరు రూరల్: చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా రోడ్ల పక్కన, చెట్లు కింద నివసిస్తున్న అనాథలు, వృద్ధులకు ఉద్దాన మైటీ సేవా సంస్థ ప్రతినిధులు మంగళవారం దుప్పట్లు పంపిణీ చేశారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంతంలో ఉన్న సంచార జీవులకు అందజేసి అండగా నిలిచారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కోటిపల్లి రాకేష్, ప్రతినిధులు ఇరోతు రామ్‌కీ, ఉప్పరపల్లి సతీష్, కె.నరేష్, మదనాల ఆశిష్, గోవిందస్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



లబ్ధిదారులకు కరపత్రాలు అందజేస్తున్న సమన్వయకర్త దువ్వాడ వాణి

టెక్కలి: ఎటువంటి రాజకీయ తారతమ్యత లేకుండా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. టెక్కలి ఆదిఆంధ్రావీధిలో మంగళవారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రభుత్వ పథకాలు అందాలంటే నాయకులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు జగనన్న పాలనలో ఇంటి ముంగిటకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు టి.లోకేశ్వరరావు, నాయకులు ఎస్.శంకర్, దాలయ్య, జి.అప్పలరెడ్డి, డి.రంగబాబు, ఎ.రవి, ఎ.రాహుల్, ఆర్.మురళీరెడ్డి, జె.శంకర్, డి.కృష్ణ, జగన్, ఈశ్వరరావు, జానకి, రాజారావు, బాబూరావు, దేవ్, చిన్నారావు, సింహాచలం, వేణు, వెంకటరమణ, రాజేష్ పాల్గొన్నారు.

పోరాటయోధుడు సుబ్బారావు పాణిగ్రాహి



హరిపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

మందస: సమ సమాజం, పీడితవర్గాల విముక్తికి పోరాడిన ధీరుడు విప్లవకవి సుబ్బారావు పాణిగ్రాహి అని పలువురు వక్తలు పేర్కొన్నారు. అరుణోదయ, ప్రజాకళామండలి సాంస్కృతిక సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం మందస, హరిపురంలలో జరిగిన కార్యక్రమాల్లో అరుణోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నశెట్టి రాజశేఖర్, ప్రజా కళామండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.నీలకంఠం మాట్లాడుతూ పాణిగ్రాహి 54వ స్మారకసభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ నాయకుడు తాండ్ర ప్రకాశ్, గొరకల బాలకృష్ణ, ప్రగతిశీల మహిళాసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పోతనపల్లి కుసుమ, ఉత్తరాంధ్ర మహిళా సంఘం నాయకులు పి.అరుణ, మణి, ప్రజా కళామండలి నాయకుడు చిరంజీవులు, కుమార్, అరుణోదయ నాయకులు కుత్తం ఢిల్లీరావు, పి.లక్ష్మణరావు, ప్రజా సంఘాల నాయకులు ఎం.గోపాలం, బర్ల గోపి, రాపాక మాధవరావు, అరుణోద కళాకారులు కృష్ణవేణి, బర్ల జానకమ్మ, మాకన్నపల్లి జానకమ్మ పాల్గొన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

పలాస: వ్యవసాయ రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పలాస పీఏసీఎస్ అధ్యక్షుడు పైల చిట్టిబాబు కోరారు. పి.ఎ.సి.ఎస్.కార్యాలయంలో గోపాలపురం గ్రామానికి చెందిన రైతు బమ్మిడి రాజారావుకు రూ.8లక్షలు, తాళభద్రకు చెందిన రాజాం ప్రసాదరావుకు రూ.5లక్షల రుణాల చెక్కులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఈఓ శ్రీనివాసరావు, డీసీసీబీ బీఎం డి.కృష్ణారావు, సూపర్‌వైజర్ ఎర్రయ్య, శ్రీనివాసరావు, విజయ్ పాల్గొన్నారు.

జగనన్న పుట్టిన రోజు వేడుకలకు సన్నద్ధం



నందిగాం: కార్యకర్తలతో మాట్లాడుతున్న దువ్వాడ వాణి

నందిగాం: ఈ నెల 21న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుకలు టెక్కలిలో ఘనంగా నిర్వహించనున్నట్లు నియోజకవర్గ సమన్వయకర్త దువ్వాడ వాణి అన్నారు. మంగళవారం నందిగాం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు ఆధ్వర్యంలో మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. వేడుకల్లో పార్టీ శ్రేణులంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి జడ్యాడ జయరాం, కింతల ధర్మారావు, మాదిన గోపాలకృష్ణ, బాలక మధు, తమిరె బలరాం, కంచరాన శ్రీధర్, కోనారి రామారావు, అట్టాడ శ్రీనివాసరావు, పోలాకి మోహనరావు, మడపాల తిరుపతిరావు, కొల్లి శ్రీరాములు, బొంగి మోహనరావు, మల్ల సీతారాం, బార్నాన బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

టెక్కలి: ఈ నెల 21న టెక్కలిలో జరిగే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బగాది హరి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యకర్తలంతా ర్యాలీగా వైఎస్సార్ జంక్షన్‌కు చేరుకోవాలని, ఉదయం 9 గంటల నుంచి స్వచ్ఛంద రక్తదాన శిబిరం, మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాలు, కేక్ కటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఆధునిక వైద్యసేవలు వినియోగించుకోవాలి



ఆధునీకరించిన పీహెచ్‌సీని ప్రారంభిస్తున్న డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీఈఓ షమిక్ తెహరాన్



మఠం సరియాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

కంచిలి: ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలందించాలనే ఉద్దేశంతో మారుమూల ఉన్న పీహెచ్‌సీలను డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ అభివృద్ధి చేస్తోందని, వాటిని ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ సీఈఓ షమిక్ తెహరాన్ అన్నారు. కంచిలి మండలం మఠం సరియాపల్లి పీహెచ్‌సీని డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అత్యాధునికంగా పునర్నిర్మించారు. దీన్ని డీఎంహెచ్ఓ డాక్టర్ మీనాక్షితో కలిసి మంగళవారం ప్రారంభించారు. సీఎస్ఆర్ కార్యకలాపాల్లో భాగంగా డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, జిల్లా యంత్రాంగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖతో కలిసి మఠం సరియాపల్లి పీహెచ్‌సీని ఉన్నతీకరించి జాతికి అంకితం చేశారు. 2022 సెప్టెంబర్‌లో పాతర్లపల్లిలో మొదటి పీహెచ్‌సీని ఆధునీకరించగా, తర్వాత సరుబుజ్జిలి, శ్రీకాకుళం, గార, కొర్లాం, మెళియాపుట్టి ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ కొణపల సురేష్, ఎంపీటీసీ సభ్యుడు బుడ్డెపు విశ్వనాథం, పీహెచ్‌సీ వైద్యులు సుష్మిత, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేస్తున్న మంత్రి సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: పలాస మండలం బ్రాహ్మణతర్లా మేజరు పంచాయతీలో క్రిస్టియన్ చర్చి వద్ద మంగళవారం రాత్రి క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చినబాడాం ప్రేయర్ టెంపుల్ బిషప్ డీఎస్‌వీఎస్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి సీదిరి అప్పలరాజు ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేశారు.

పేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ



పేద కుటుంబాలకు సరుకులు అందజేస్తున్న సభ్యులు

టెక్కలి: పట్టణానికి చెందిన అభయం యువజన సేవా సంఘం వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం టెక్కలిలోని పలువురు నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. అభయం ఆరు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా 20 నిరుపేద కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 25 కేజీల బియ్యం, 20 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టి.విష్ణు, ఎస్.దిలీప్, కె.వసంత్, ఎ.జగన్నాథంతో పాటు సంఘం సభ్యులు డి.శ్రీనివాసరావు, ఎల్.కామేష్, ఎస్.సింహాచలం, మున్నా, ఎ.వీరభద్రం, యు.గోవిందరావు, బి.నాగరాజు, ఎం.దుర్గారావు, ఎస్.కృష్ణ, జె.డిల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.